ప్రజాశక్తి

శనివారం 7 అక్టోబర్ 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

వేగంగా భవనాల నిర్మాణం పూర్తి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణాల ప్రగతి పై శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెడ్డిగూడెం మండలంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని ముగించుకుని తిరుగు ప్రయాణంలో నిర్వహించిన జామ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మొదటి ప్రాధాన్యతగా చేపట్టిన 233 గ్రామ సచివాలయాలు, 141 రైతు భరోసా కేంద్రాలు, 114వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్‌ల మొత్తంగా 588 నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. చేపట్టిన భవన నిర్మాణాలకు సంబంధించి ఫినిషింగ్ వర్క్‌లను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ప్రారంభించిన భవనాలను బిలో బేస్‌మెంట్ స్థాయి ఉన్న వాటిని బేస్‌మెంట్ స్థాయికి, బెస్‌మెంట్ స్థాయి ఉన్న వాటిని రూఫ్ లెవల్ స్థాయి ఉన్న వాటిని, ఫినిషింగ్ స్థాయికి తీసుకువచ్చేలా పనులను వేగవతం చేసి నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనులలో ఎదురవుతున్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 233 గ్రామ సచివాలయ భవనాలకు గాను 122 భవనాలను పూర్తి చేసి అప్పగించడం జరిగిందని, మూడు భవన నిర్మాణాలు పూర్తి అయ్యాయని 14 భవనాలు తుది దశకు చేరుకున్నాయని 77 భవనాలకు రూఫ్ స్థాయి పూర్తి అయ్యాయని 13 రూఫ్ స్థాయిలో చేరుకున్నాయని141 రైతు భరోసా కేంద్రాలకు గాను 67 భవనాలను పూర్తి చేసి అప్పగించడం జరిగిందని ఒక భవన నిర్మాణం పూర్తి అయిందని 17 భవనాలు తుది దశకు చేరుకున్నాయని, 44 భవనాలకు రూఫ్ స్థాయి పూర్తి అయ్యాయని, 12 రూఫ్ స్థాయిలో చేరుకున్నాయని 114 వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్‌లకు గాను 37 భవనాలను పూర్తి చేసి అప్పగించడం జరిగిందని నాలుగు భవన నిర్మాణాలు పూర్తి అయ్యాయని 9 భవనాలు తుది దశకు చేరుకున్నాయని 57 భవనాలకు రూఫ్ స్థాయి పూర్తి అయ్యాయని 7 రూఫ్ స్థాయిలో చేరుకున్నట్లు పంచాయతీరాజ్ ఎస్ఇ ఏ. వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ ఎస్ఈ, ఏ వెంకటేశ్వరరావు, డివిజనల్ ఇంజినీర్లు కె. కృష్ణ కిరణ్, యం శ్రీనివాస్, కె. సుధ, కె. చక్రవర్తి జిల్లాకు చెందిన ఆర్‌డివోలు ఎంపిడివోలు పాల్గొన్నారు.

సాగు సంక్షోభం

- కృష్ణాలో ఆరేళ్లగా తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- వ్యవసాయ భూముల్లో విస్తరిస్తున్న రియల్ వెంచర్లు, ఆక్వా సాగు



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

"వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేశాము" అని ప్రభుత్వాలు పలుకుతున్న ప్రగల్భాలు ఆచరణలో నీటి మూటలుగా మారుతున్నాయి. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పంటల సాగు సంక్షోభంలో పడుతోంది. వ్యవసాయం గిట్టుబాటు కాక పంటల సాగుకు రైతులు విముఖత చూపుతున్నారు. దీంతో జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం ఏటా క్రమంగా తగ్గిపోతోంది. ఆరేళ్లుగా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయాలు తేటతెల్లం అవుతోంది. 2018-19 ఖరీఫ్ సీజన్లో 2,04,659 హెక్టార్లలో ఉద్యాన, వ్యవసాయ పంటలు సాగవ్వగా, 2023-24 సీజన్లో 1,79,370 హెక్టార్లలోనే సాగయ్యాయి. దీంతో గత ఆరేళ్లలో సాగును పరిశీలిస్తే...25,289 హెక్టార్ల వరకు సాగు తగ్గిపోయింది. మరోవైపు వ్యవసాయ భూముల్లో ప్రత్యామ్నాయంగా ఆక్వా సాగు, రియల్ వెంచర్లు విస్తరిస్తున్నాయి.

సంవత్సరం	ఖరీఫ్ విస్తీర్ణం (హెక్టార్లలో)	రబీ (హెక్టార్లలో)	మొత్తం విస్తీర్ణం (హెక్టార్లలో)
2018-19	2,04,659	1,62,612	3,67,271
2019-20	2,03,791	1,72,659	3,76,450
2020-21	1,96,654	1,72,474	3,69,128
2021-22	1,95,111	1,55,119	3,50,230
2022-23	1,80,946	1,52,251	3,33,197
2023-24	1,79,370	అక్టోబర్ 1 నుంచి మార్చి 31 వరకు	

కృష్ణాజిల్లాలో వరితోపాటు ఒకప్పుడు చెరకు ప్రధాన పంటగా సాగయ్యేది. పెట్టుబడులు పెరిగిపోవడం, సాగు గిట్టుబాటు కాకపోవడంతో ఈ రెండు పంటల సాగుకు రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వరి పంటకు సగటున ఎకరానికి రూ.35 వేలు, చెరకు పంటకు లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టాల్సి వస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు, కనీస మద్దతు ధర అందకపోవడం, అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగుచేస్తున్న కౌలు రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహాలు, పంట పెట్టుబడులకు రుణాలు అందడం లేదు. దీనికితోడు కాల్వలు, డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో అధిక వర్షాలకు వరి పొలాలు ముంపునకు గురవుతున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వరుస నష్టాలను తట్టుకోలేక కోడూరు, నాగాయలంక, కృత్తివెన్ను ప్రాంతాల్లో వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగును రైతులు నిలిపివేశారు. దశాబ్దం క్రితం 40 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగయ్యే చెరకు పంట క్రమేణా తగ్గిపోయింది. దీంతో హనుమాన్ జంక్షన్, లక్ష్మీపురంలోని రెండు చక్కర (మిగతా 6లో)

సమస్యలకు కేరాఫ్ 'సెంట్రల్'

- దశాబ్దాల తరబడి ముందుకు సాగని గుణదల ఫ్లైఓవర్
- కార్యరూపం దాల్చని సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్
- మధురానగర్, వాంబేకాలనీ ఆర్‌యుబిలపై నిర్లక్ష్యం
- ప్రకటనలకే ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్లు పరిమితం



నిలిచిపోయిన గుణదల ఫ్లైవోవర్ (పాతచిత్రం)

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా సమస్యలకు కేరాఫ్‌గా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నిలుస్తోంది. దశాబ్దాల తరబడి అనేక సమస్యలకు పరిష్కారానికి నోచుకోవడంలేదు. ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల సమస్యలు మాత్రం అలాగే తిష్టవేసి ఉంటున్నాయి. నియోజకవర్గంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్న సమస్యలు అటు అధికార, ఇటు ప్రధాన ప్రతిపక్ష టిడిపిలకు ప్రతిసారీ ఎన్నికల వాగ్దానాలుగానే తెరపైకి వస్తున్నాయి. పలు ప్రాజెక్టులు నిధుల్లేక వెక్కిరిస్తున్నాయి. మూడు ప్రభుత్వాలు మారినా గుణదల ఫ్లైవోవర్ మొండిగోడలకే పరిమితమైంది. ఇది ఎప్పటికి పూర్తవుతుందో ప్రశ్నార్ధకంగా మారుతోంది. ప్రధానంగా సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్ సమస్య ఎంతోకాలంగా ఉంది. ప్రస్తుతం ఉన్న ఫ్లైవోవర్‌పై వాహనాలు, జనాభా రాకపోకలతో భారీగా పెరిగిపోయింది. దీంతో ఆ ఫ్లైవోవర్ నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. దీని పక్కనే రెండో ఫ్లైఓవర్ నిర్మించాలని సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిక, వాంబేకాలనీల ప్రజలతోపాటు నూజివీడు వైపు నుండి వచ్చే ప్రయాణీకులు దీని ఆవశ్యకతను ఎప్పటి నుంచో ప్రభుత్వానికి తెలియజేస్తున్నా సరైన స్పందన లభించడంలేదు. ప్రధానంగా సిపిఎం, ఇతర వామపక్షాలు, ఫ్లైవోవర్ సాధన సమితి పలు రూపాల్లో అనేక సార్లు ఆందోళన నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకుండా పోతోంది. ఎన్నికైన ప్రభుత్వాలకు రెండో ఫ్లైఓర్ నిర్మించాలనే చిత్తశుద్ధి లేకుండాపోతోంది. వాంబేకాలనీ వద్ద ఆర్‌యుబి సదుపాయం లేక ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రజలు అవస్థలు పడుతూ రైలు పట్టాలను దాటాల్సి వస్తోంది. అలా వెళుతున్న వారిపైనా రైల్వే అధికారులు జరిమానాలు విధిస్తున్నారు. ఈ (మిగతా 6లో)

నేటి నుండి 14 వరకు సిపిఎం ప్రజాపోరు పాదయాత్ర

ప్రారంభ సభకు హాజరుకానున్న రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి శనివారం నుండి సిపిఎం ఆధ్వర్యాన ప్రజాపోరు పాదయాత్ర జరగనుంది. ఈనెల 14వ తేదీ వరకు జరిగే ఈ పాదయాత్రను ఈనెల 7వ తేదీ ఉదయం 9 గంటలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రారంభిస్తారు. సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటరు నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు తదితరులు పాల్గొంటారు. సాయంత్రం 4 గంటల నుంచి 60వ డివిజన్ శాంతినగర్‌లో పాదయాత్ర జరుగుతుంది.

విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం

వామపక్షాల నేతలు వెల్లడి

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న విద్యుత్ సంస్కరణలను ప్రజలంతా వ్యతిరేకించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు తగ్గించాలని సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శి వై నరసింహారావు డిమాండ్ చేశారు. వినాశకరమైన ఈ సంస్కరణలకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం ఉదయం జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మచిలీపట్నం కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ కాలంలో విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ (మిగతా 6లో)



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వామపక్షాల నేతలు

నేడు మంచినీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యాధరపురం హెడ్‌వాటర్ వర్క్స్ 11 ఎంజిడి క్లియర్ వాటర్ సంపును శుభ్రం చేసే నిమిత్తం శనివారం ఉదయం 8 నుండి రాత్రి 11 గంటల వరకు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సర్కిల్-1 కె.నారాయణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. దీని కారణంగా పశ్చిమ నియోజకవర్గంలోని లారీస్టాండ్, భవానీపురం ప్రియదర్శినీకాలనీ, హెచ్‌బీ కాలనీ-1, 2, రామరాజ్యనగర్, విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్, బ్రహ్మంగారి మఠం-1, 2, టేనర్‌పేట, లంబాడీపేట కొండ ప్రాంతం, సొరంగం ప్రాంతం, ఊర్మిళా సుబ్బారావు నగర్, జక్కంపూడి హౌసింగ్ కాలనీ, గొల్లపాలెం గట్టు, చిట్టినగర్, ఫ్రైజర్‌పేటల్లో మంచీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. డైరెక్ట్ వాటర్ సప్లై ప్రాంతాలైన కెఎల్ రావు నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, నాగమ్మ సత్రం, నైజాం గేట్, సౌమ్య థియేటర్ ప్రాంతం, ఫోర్‌మెన్‌బంగ్లా, మిల్క్ ప్రాజెక్ట్ కొండ ప్రాంతం, వించిపేట, సితార, రామరాజ్యనగర్ బూస్టర్, ఏకలవ్యనగర్, వెలంపల్లి కాలనీ, ఐరన్ యార్డ్, లక్ష్మీనగర్ కాలనీ, నులకపేట, దర్గా ఏరియా ప్రాంతాల్లో నీటి సరఫరా నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయుడు ప్రసాద్ బాబుకు పురస్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: కె.వి.ఆర్, జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ గుంటూరు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం విజయవాడలోని మాకినేని బసవపూర్ణయ్య విజ్ఞాన కేంద్రంలో మండలంలోని తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న టి ప్రసాద్ బాబుకు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ పురస్కారాన్ని ఎమ్మెల్సీ కె యస్ లక్ష్మణ రావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ భాగ్యలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులు విసిహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రసాద్‌బాబును సత్కరిస్తున్న దృశ్యం

రూ.35 లక్షలతో అంతర్గత రోడ్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు 35 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు, ఇన్ – ఔటు గేట్లు, డైనింగ్ హాల్ ఏర్పాటుకు శుక్రవారం హాస్పటల్‌లో రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్య పేట నియోజ కవర్గ శాసన సభ సభ్యులు సామి నేని ఉదయ భాను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ అభివద్ధికి ప్రత్యేకంగా కషి చేస్తున్నట్లు తెలిపారు. 3.5 కోట్ల రూపాయలతో హాస్పిటల్ అభివద్ధి చేయడం జరిగిందని, అదేవిధంగా 30 పడకల నుంచి 50 పడకలుగా పెంచడం జరిగిందని తెలిపారు. గత తెలుగుదేశం హయాంలో ముగ్గురు డాక్టర్లు మాత్రమే హాస్పటల్‌లో ఉండేవారని, నేడు మన జగనన్న పాలనలో ముగ్గురు డాక్టర్ల నుండి 11మంది డాక్టర్లను పెంచినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వ హాస్పటల్ తో పాటుగా పట్టణంలో సుమారు 2 కోట్ల రూపాయలతో రెండు ప్రభుత్వ హాస్పటల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, నూకల సాంబ, పందుల రోశయ్య, ప్రభుత్వ హాస్పిటల్ అభివద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, నాయకులు తన్నీరు నాగేంద్ర, డాక్టర్లు పవన్ తదితర వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేసిన ఎంఎల్‌ఎ

బిజెపి జిల్లా కోశాధికారిగా బుల్లబ్బాయి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బిజెపి ఎన్టీఆర్‌జిల్లా కోశాధికారిగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంనకు చెందిన అవ్వారు శ్రీనివాసరావు (బుల్లబ్బాయి) నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ నియామకపు ఉత్తర్వులను జారీచేశారు. బిజెపిలో బూత్ స్థాయి కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన అవ్వారు బుల్లబ్బాయి అటుపై డివిజన్ స్థాయికి ,మండల స్థాయికి, ఆపై విజయవాడ నగర కమిటీ కోశాధికారిగా ఎదిగారు.


బుల్లబ్బాయి

దిష్టిబొమ్మ దహనం

మైలవరం : టిడిపి నాయకులు సిఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం స్థానిక వైసిపి నాయకులు చంద్రబాబు, దేవినేని దిష్టిబొమ్మలను బోసుమ సెంటర్లో దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబును అరెస్టు చేస్తే జగన్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. పోలవరం గజదొంగ చంద్రబాబు ఉమాలేనని విమర్శించారు. ముందుగా వైసిపి కార్యాలయం నుండి బోసు బొమ్మ సెంటర్ వరకు చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

పలుచోట్ల ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 51వ డివిజన్లో కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ డివిజన్లోని పితాని అప్పలస్వామి వీధిలో గల లేబర్ కాంగ్రెస్ ఆఫీస్ వెనుక ప్రాంతంలో అవగాహన ర్యాలీని ప్రారంభించారు. తొలుతగా కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ ఏఎన్ఎంలకు టెస్ట్‌లకు సంబంధించిన కిట్లను అందజేశారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరికి అందేలా చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, స్టాఫ్ నర్స్ అరుణ, ఆశా వర్కర్లు, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వత్సవాయి : ఆరోగ్య సురక్ష వైద్య పరీక్షలు, రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ రెడ్డి తెలుగు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ధ్యేయంగా కషి చేస్తున్నారని జెడ్పిటిసి ఎస్ పోగు దేవమని, ఎంపిపి కొలుసు రమాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని డబల్ పల్లి గ్రామంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచి కొట్టే నగేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పండగ శ్రీనివాసరావు ఏసుకోకు శ్రీనివాసరావు వైద్యాధికారి సుష్మ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులను గుర్తింపుకు ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. తిరువూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరోగ్య కార్యకర్తలకు పలు చూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జడ్పీటిసి యరమల రామచంద్రారెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ కె.బాల శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐసిడియస్ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శంకరబాబు, సిబ్బంది పాల్గొన్నారు. **గంపలగూడెం:** శుక్రవారం వినగడప లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష సురక్ష కార్యక్రమానికి 616 మంది వివిధ రకాల వ్యాధులు కలిగిన ప్రజలు పాల్గొన్నారు.అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు.డాక్టర్ కీర్తి గైనకాలజిస్ట్, శతి,సురేష్ మరియు సిబ్బంది ఈ సేవలను అందించారు. ప్రాంగణంలో ఐసిడిఎస్ ఏర్పాటుచేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక తను సంతరించుకుంది.


వన్‌టౌన్‌లో టెస్టింగ్ కిట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్


కంచికచర్లలో కార్యక్రమంలో ఎంఎల్‌ఎ

కరెంటు ఛార్జీలు తగ్గించాలి

విజయవాడ : కెవిపిఎస్ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఈరోజు విజయవాడ మాచవరం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద కెవిపిఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ జెండాను సిఐటియు ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి యం.వి.సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన "కరెంట్ చార్జీలు-ప్రజలపై భారాలు" బంహిరంగ స్టడీసర్కిల్‌లో సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశ వ్యాపితంగా ప్రజలకు పాలక ప్రభుత్వాలు మౌలిక వసతులు కల్పించే బాధ్యత కలిగి వుండాలన్నారు. 1990కి ముందు ప్రజల అవసరాలు ప్రభుత్వాలు ప్రధాన బాధ్యత వహించాయన్నారు. సరళీకరణ విధానాలు అమలు చేయటం మొదలెట్టాక ప్రజల మౌలిక వసుతులు అందించే బాధ్యతలు ప్రైవేటు వారికి అప్పగించి, కార్పొరేట్ శక్తులతో జతకట్టి ప్రజలను దోచుకుంటున్నారన్నారు. ఈ సదస్సులో తూర్పు సిటీ ఉపాధ్యక్షులు గుడిశ అమృతరావు, రూరల్ మండలం నాయుకులు తాళ్ళూరి నరసింహారావు, ఎన్ శివ,కె బెంజమెన్ తదితరులు హాజరయ్యారు.


మాట్లాడుతున్న సుధాకర్


హజ్ యాత్రికులు

హజ్ యాత్రికులకు స్వాగతం

ప్రజాశక్తి వీరులపాడు : హజ్‌యాత్రకు బయలుదేరిన జుజ్జూరు గ్రామానికి చెందిన జైరాబే ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జుజ్జూరు మండల కేంద్రంలోని జుజ్జూరు గ్రామానికి చెందిన డాక్టర్ మీరా సాహెబ్ సతీమణి షేక్ జైరాబేగం హజ్ యాత్రకు బయలుదేరారు. వీరితోపాటు జగ్గయ్యపేట నందిగామ పలు గ్రామాలకు చెందిన ముస్లిం కుటుంబాల నుండి 50 మంది శుక్రవారం సాయంత్రం బయలుదేరారు. హజ్‌యాత్రకు బయలుదేరిన ముస్లింలకు నందిగామ జుజ్జూరు గ్రామాల్లో ఘన స్వాగతం పలికి వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు.

నందిగామలో కమిషనర్ జయరాం పర్యటన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో 12వ వార్డులో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరాం వార్డులో శుక్రవారం పర్యటించారు. వార్డులో అపరిశుభ్రంగా వున్న ఖాళీ స్థలాలను గుర్తించి స్థల యజమానులకు నోటీసులు ఇవ్వడంతో పాటు హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వార్డులో వీధి లైట్లు, చెత్త సేకరణపై ప్రజలు సమస్యలు తెలుపగా త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా సచివాలయ హెల్త్ సెక్రటరీలు మరియు సచివాలయ శానిటరీ సెక్రెటరీలు కలిసి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ముందుగా అవగాహన కల్పించాలని తెలియజేశారు. మురుగు గుంతలు, వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యం.యల్ ఆయిల్, ఆయిల్ బాల్స్ వేయించి ప్రారంభ దశలోనే దోమల లార్వాను నిర్మూలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమల నిర్మూలనకు జరుగుచున్న డే ఫాగింగ్, దోమల మందు పిచికారిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ రవికుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నందిగామలో 12వ వార్డులో పర్యటిస్తున్న కమిషనర్ జయరాం

'గడపగడపకూ' స్పందన

పెనుగంచిప్రోలు : మండల కేంద్రంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకు సర్పంచి వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో వందలాదిమంది మహిళలు ప్రజలు గులాబీ పూలతో ఆయనపై పూల వర్షం కురిపించారు. పార్టీ మహిళా విభాగం నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, గ్రామ సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు, ధర్మకర్తలి మండలి సభ్యులు, అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.


సామినేని ఉదయభానుకు పూలవర్షంతో స్వాగతం పలుకుతున్న మహిళలు

టిడిపి నిరసనలు, దీక్షలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు "బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలు" కార్యక్రమంలో భాగంగా 28 రోజులుగా జగ్గయ్యపేట పట్టణంలో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు అధ్యక్షతన శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు జొన్నలగడ్డ రాధాకష్ణమూర్తి, తదితర గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** టిడిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 39వ డివిజన్ అధ్యక్షులు కె. శివశర్మ, కె.సాంబశివరావు, క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్, డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో టీమ్ టీడీపీ కుటుంబ సభ్యులతో జరుగుతున్న రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో బేగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ అధ్యక్షులు కె.శివశర్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి కండవల్లి సాంబశివరావు, కొత్త మాసు లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జిలు యేదుపాటి రామయ్య, బడుగు గణేష్, బూర కనకారావు , కొల్లిపర తేజస్, గొలగాని అనిల్, జిల్లా కార్యాలయం కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ, మహిళ విభాగం అధ్యక్షురాలు సుకాశి సరిత పాల్గొన్నారు.


వన్‌టౌన్‌లో...


జగ్గయ్యపేటలో

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు స్పందన : కలెక్టర్


అవనిగడ్డలో...

ప్రజాశకి- కలక్టరేట్(కృష్ణా) : జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాల్లో గత సెప్టెంబర్ నెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శిబిరాలను సజావుగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబము సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనేది ప్రభుత్వ ఉద్దేశం అని ఆ దిశగా ప్రతి ఇంటికి వాలంటీర్లు, ఏఎన్ఎంలు వచ్చి కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి సమీపంలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వైద్య ఆరోగ్య శిబిరాలకు వచ్చి వైద్యులకు చూపించుకుని మందులు ఉచితంగా పొందవచ్చనే విషయం తెలియజేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఏదేని అనివార్య కారణాల వలన ఇంటి వద్ద వైద్య పరీక్షలు చేయించుకోని వారు నేరుగా వైద్య శిబిరానికి వచ్చి కూడా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చున్నారు. జిల్లాలోని ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ కోరారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** పేదలకు వారి చెంతకే ఉచిత వైద్య సేవలు అందించే విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం పంచాయతీ పరిధిలోని రెండవ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం పేదలందరికీ వారి ప్రాంతంలోనే ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయని తెలిపార.ు అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన ఎమ్మెల్యే రమేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో మరియా దేవి, తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఎంపిటీసీ సభ్యులు గణేష ఇతరులు పాల్గొనగా డాక్టర్లు రాహుల్ ప్రభాకర్ జయసుధ గౌతమ్ కుమార్ జ్యోతిర్మయి రోగులను పరీక్షించి వారికి మందులు అందజేశారు. **ప్రజాశక్తి-గన్నవరం :** స్థానిక జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ నిర్వహిం చారు. ఈ క్యాంపును ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి, జెడ్పీ కోప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, సర్పంచి నిడమర్తి సౌజన్య ప్రారంభిం చారు. క్యాంప్ లో అందిస్తున్న వైద్య సేవలను ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్యులు పి. శివప్రసాద్. ఐ. సాయివైష్ణవి, నిమ్మగడ్డ అఖిల్. శ్రీశతి నేతత్వంలో 466 మందికి వైద్య సేవలందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్యాంపు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఎంపీడీఓ ఈ. సత్యకుమార్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. గ్రామ వలంటీర్లు దగ్గరుండి రోగులకు కేసెట్లు నమోదు చేయించడంతో పాటు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేకాధికారి ఎండీ. హాజీబేగ్, వైఎస్సార్సీపీ క్రిస్టియన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పి. జయరాజు, మహిళా విభాగం నాయకురాలు కురాటి అరుణకుమారి. పలువురు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** పేదలు ఒక్క మందు బిళ్ళ కూడా బయట కొనే అవసరం లేకుండా ప్రభుత్వ వైద్య రంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బులోపేతం చేశారని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ వైద్య సేవలను సీఎం జగన్ అభివద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, పి ఎస్ ఎస్ చైర్ పర్సన్ నాని, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకనాథ్ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల పరిధిలోని పురిటి పాడు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురిటిపాడు పంచాయతీ పరిధిలోని ప్రజల వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి 322 మందికి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందజేశారు. అలాగే మండల ప్రాథమిక పాటశాలలోని విద్యార్థులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముక్కు సోమేశ్వరరావు ,పురిటిపాడు సర్పంచ్ కాగిత నరేంద్ర బాబు, ఉప సర్పంచ్ అనగాని రంగారావు వార్డు మెంబర్లు , గుడ్లవల్లేరు పి.హెచ్.సి. వైద్యులు డాక్టర్ ఎన్. గోపాల్ నాయక్ , కౌతవరం పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ శ్రావ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ప్రారంభించారు. స్థానిక ఆంధ్రనలంధ్ర పాఠశాల లో పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 19,20,21, 22,23,24,25 సచివాలయాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఈసీజీ, కంటి పరీక్షలు, ఆరోగ్య సురక్ష కిట్లులను వైసీపీ పట్టణాధ్యక్షుడు గోర్ల శ్రీనుతో కలసి కమిషనర్ మురళీకృష్ణలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అర్యోగ మిత్రలు, ఎఎన్ఎంలు, వాలంట్రీర్లు సచివాలయం సిబ్బంది, వైసీపి నాయకలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెదపారుపూడి :** ప్రజలందరూ ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష పథకం ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని జడ్పీ సీఈఓ జ్యోతిబాస్ అన్నారు. శుక్రవారం మోపర్రు గ్రామంలో పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆ శిబిరాన్ని జడ్పీ జ్యోతిబాస్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల వద్దకి వైద్య సేవలు అందించాలని ప్రతిష్టాత్మంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరికి షుగరు బిపి నుండి దీర్ఘకాల వ్యాధులు వరకు ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరి వద్దకు వైద్య సిబ్బంది వెళ్లి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అవసరమైన వారికి సర్జరీలు కూడా చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్ , సర్పంచ్ జూపల్లి రాజేశ్వరి, గోళ్ళు సోమేశ్వరరావు , మూల్పూరి హరీష్, జూపల్లి వెంకటరావు, జాజుల చిన్నారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** గ్రామాలలో వైద్య సేవలు అందరికీ అందే విధంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యసేవలు అందిస్తోందని కష్ణాపురం గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని కష్ణాపురం పాఠశాల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా డిఎంహెచ్వో గీతాబాయ్, ఉయ్యూరు ఆర్డిఓ విజయ కుమార్, తహసీల్దార్ రాజ్యలక్ష్మీ, ఎండిఓ విఠల్‌పాల్, వైసిపి నాయకులు గంజాల సీతారామయ్య, పరస జగన్, బండ్రపల్లి శ్యాం, యార్లగడ్డ శివ, వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల, కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాలాజీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ :** జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి నాంది పలికారని నాటక రంగ డైరెక్టర్ నక్క గాంధీ అన్నారు. శుక్రవారం బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలోని హైస్కూల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఎంపీపీ ఎర్రగొల్ల నగేష్, జడ్పిటిసి గంగా భవాని లతో కలిసి ఆయన పాల్గొన్నారు. వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరికి ఏవిధమైన పరీక్షలు చేయాలన్న, మందులు ఇవ్వాలన్న అంతా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. జడ్పిటిసి గంగాభవాన్ని వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సర్పంచ్ చౌటుపల్లి భారతి, వైసిపి నాయకులు ఆవిర్నేని ఉదయ భాస్కరరావు, అక్కినేని సత్య వరప్రసాద్, తేరుముచ్చి దేవదాసు, దేవరకొండ జోజి బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


పమిడిముక్కలలో..


బాపులపాడు మండలంలో...


గుడ్లవల్లేరులో...

చెక్ బౌన్స్ కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : సంస్థను మోసం చేసిన కేసులో ఆక్వాఫీడ్ డీలర్ను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. కానుమోలు శివారులోని గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ తయారు చేస్తున్న ఆక్వాఫీడ్కు డీలర్గా కొప్పర్తి పాండురంగారావును నియమించు కున్నామని, సంస్థ నుండి కొనుగోలు చేసిన ఫీడుకు గాను చెల్లించాల్సిన మొత్తానికి చెక్కులు జారీ చేశారని కానీ చెక్కులు బౌన్స్ కావడంతో సంస్థ అతనిపై కేసు నమోదు చేసినట్లు గోద్రెజ్ అక్వా బిజినెస్ ఆపరేషన్ హెడ్ పి.శివశంకర్ వివరించారు. నిందితుడు కోర్టుకు హాజరుకాక పోవడంతో గత నెల 22వతేదీన నా కోర్టు న్బెయిలబుల్ వారెంటు జారీ చేయడంతో కాళ్ల మండలం దొడ్డనపూడిలోని పాండురంగారావు నివాసంలోనే అదుపులోకి తీసుకుని చండీఘడ్ కోర్టుకు తరలించారని ఆయన తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి


దుర్గాప్రసాద్ (ఫైల్)

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్: నూతనంగా నిర్మిస్తున్న ఇంటిపై నిలబడి ఉన్న యువకుడికి కరెంట్ షాక్ తగిలి మతి చెందిన ఘటన శుక్రవారం కొత్తపల్లిలో చోటుచేసుకుంది. కొత్తపల్లి గ్రామానికి చెందిన రామిశెట్టి దుర్గాప్రసాద్ (24) గ్రామ వాలంటీరుగా పనిచేస్తుంటాడు. జగనన్న కాలనీలో నిర్మిస్తున్న తన స్వంత ఇంటిని నీటితో తడుపుతూ కరెంట్ వైర్లను తప్పించే క్రమంలో విద్యుత్ షాకు గురైనట్లు స్థానికులు తెలిపారు. మతుని కుటుంబాన్ని వైసీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ,టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు యార్లగడ్డ సతీష్, కార్యదర్శి పుట్టా సురేష్, జనసేన నియోజకవర్గ నాయకుడు చలమలశెట్టి రమేష్ బాబు పరామర్శించారు.

రాహుల్‌గాంధీకి ప్రధాని క్షమాపణ చెప్పాలి



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రాహుల్ గాంధీని రావణా సూరుడుగా పోస్టర్ తయారు చేసి భారతీయ జనతాపార్టీ అధికారిక వెబ్సైట్ లో పెట్టడం దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు కొడమంచిలి చంద్ర శేఖర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియాలో వచ్చిన వాటిని వెంటనే తొలగించాలనీ,దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ కి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భముగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దేశవ్యాప్తంగా గాంధేయ మార్గంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. దేశ ప్రజలకి బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన ఫలాలు కేంద్ర ప్రభుత్వం హరిస్తుందనీ, ఈ ప్రభుత్వం వవహరిస్తున తీరును దేశ ప్రజానీకం గమనిస్తున్నారాన్నారు. సామాన్య ప్రజల జీవనం ఎంతో కష్ట సాధ్యమైనదని, దేశంలో పెట్రోలు, మరియు డీజిల్ , గ్యాస్, నిత్యావసర సరుకులు పెంచుకుంటూ ప్రధాని మోడీ ప్రభుత్వ ఆస్తుల అమ్మకం చేస్తూ దేశంలో రావణపాలన చేస్తూ రాహుల్ గాంధీని రావణాసురుడు గా సోషల్ మీడియా లో ప్రసారం చేయుట సిగ్గుమాలిన చర్య అని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

చల్లపల్లి చేరిన పాదయాత్ర

ప్రజాశక్తి-చల్లపల్లి : మార్కాపురం నుంచి ఇచ్చాపురం వరకూ వైసీపీ రాష్ట్ర నాయకులు షేక్ జిలాని బాషా చేపట్టిన 4200 కిలోమీటర్ల ప్రజా సంక్షేమ పాదయాత్ర శుక్రవారం చల్లపల్లి చేరుకుంది. ఆయనకు వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా మహిళా నాయకురాలు వందలపాటి లక్ష్మి, వందలపాటి కుటుంబరావు, మైనార్టీ నేత పఠాన్ కరీముల్లా ఖాన్, మండల సచివాలయాల కన్వీనర్ యడ్ల జగదీష్ తదితరులు ఉన్నారు

టిడిపి నాయకుల అడ్డగింత


టిడిపి నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ నుంచి రాజమండ్రి బయలుదేరిన నారా లోకేష్ వెంట వెళ్తున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్రను, దేవినేని ఉమామహేశ్వరరావు ను కార్లకు అక్రమంగా బారికేడ్లు పెట్టీ పొట్టిపాడు వద్ద పోలీసులు అడ్డు కోవడం శుక్రవారం వివాదస్పదమైంది. హనుమాన్ జంక్షన్ సిఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో పొట్టిపాడు టోల్ ప్లాజా వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అటుగా వెళుతున్న టిడిపి వాళ్ళ కార్లను నిలిపివేసి నాయకులు వెళ్లడానికి వీలు లేదని అడ్డం చెప్పారు. బారికెడ్లు పెట్టి మమ్మల్ని నిర్బంధిం చాలని ప్రయత్నిస్తున్నారా....అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పోలీసులపై ఆగ్రహించారు. ఒక సందర్భంలో బారికేట్లను తోసి వేయడానికి ప్రయత్నించారు. పోలీసులు వారించారు. అనంతరం నాయకులు వెనుతిరిగి వెళ్లిపోయారు. వైసీపీ తీరును యార్లగడ్డ వెంకట్రావు తప్పు పట్టారు.

తిరువూరు సిఐగా షేక్ అబ్దుల్



ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా షేక్ అబ్దుల్ నభి నియమితులయ్యారు. ఇప్పటి వరకు సిఐ పని చేసిన రుద్రరాజు భీమరాజు వేకెన్సీ రిజర్వు (విఆర్)లో ఉంచుతూ విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. విఆర్‌లో నభి తిరువూరు సిఐగా త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.

టిడిపి నాయకులపై కేసు నమోదు


ప్రజాశక్తి మైలవరం : మాజీ మంత్రి దేవినేని ఉమతో పాటు మరో 12 మంది తెలుగుదేశం పార్టీ నాయకులపై మైలవరం పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. శుక్రవారం ఎస్సై హరిప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 5వ తేదీ సాయంత్రం సీఎం జగన్ దిష్టిబొమ్మను బోసు బొమ్మ సెంటర్లో దహనం చేశారు. పబ్లిక్కు అంతరాయం కలిగించారని, రాష్ట్ర ప్రభుత్వం, సీఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారని మైలవరం వీఆర్వో టు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవినేని ఉమా తో పాటు మరో 12 మందిపై 341,188,143,148, సెక్షన్ల కింద కేసును నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

9 నుండి తెలుగు మీడియం ఐ స్కూల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రేక్షకులకు విజ్ఞానం, వినోదం అందిస్తున్న జీ తెలుగు ఛానల్‌లో ఈ నెల 9 వ తేదీ నుంచి తెలుగు మీడియం ఐ స్కూల్ కార్యక్రమం ప్రారంభమవుతుంది అని ఛానల్ ప్రతినిది కె.ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాలను బోధిస్తూ కడుపుబ్బ నవ్వించే కార్యక్రమంగా తెలుగు మీడియం ఐ స్కూల్ వుంటుందని అన్నారు. అక్టోబర్ 8 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం వుంటుందని అన్నారు. ఎప్పటికపుడు వినూత్న కార్యక్రమాలను అందిస్తుందని అన్నారు.

దేవాలయాల అభివృద్ధికి రూ.1.50కోట్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని దీనిలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను కృషితో 15 గ్రామాలలో ఉన్న దేవాలయాల పునర్నిర్మాణం, నూతన దేవాలయాల ఏర్పాటుకు గానూ టీటీడీ శ్రీవాణి సేవా ట్రస్ట్ ద్వారా 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే గతంలో సామినేని ఉదయభాను కృషి ద్వారా 11 దేవాలయాలకు గాను కోటి 10 లక్షల రూపాయలు మంజూరు కాగా పనులు శరవేగంగా జరుగు తున్నాయని తెలిపారు. కాగా నూతనంగా మంజూరైన వాటిలో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలైన అనుమంచిపల్లిలోని గంగమ్మ తల్లి దేవాలయం, గండ్రాయిలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం, అనిగండ్లపాడు ముత్యాలమ్మ తల్లి దేవాలయం, పెనుగంచి ప్రోలులోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం, సుబ్బాయి గూడెంలోని శ్రీ గంటలమ్మ తల్లి దేవాలయం, శివాపు రంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం, శనగపాడులోని ముత్యా లమ్మ తల్లి దేవాలయం, చిట్యాలలో వీరాంజనేయ స్వామి దేవాల యం, మాచినేని పాలెంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం, రామ చంద్రపురంలోని కోదండ రామాలయం, ఆలూరుపాడులో అభ యాంజనేయ స్వామి దేవాలయం, దాములూరులో అంకమ్మ తల్లి దేవాలయం, గుండబో యినపాలెంలో నూకానమ్మ అంకమ్మ తల్లి దేవాలయం, గుమ్మడిదూరులో భక్తాంజనేయ స్వామి దేవాలయం, నవాబుపేట గ్రామంలో పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయలకు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులు మంజూరైనందుకుగాను ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.



సెరిబ్రల్ పాల్సీ శారీరక రుగ్మత మాత్రమే



బాలుడిని పరీక్షిస్తున్న డాక్టర్ దుర్గా నాగరాజు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : సరైన చికిత్సలు అందించడం ద్వారా సెరిబ్రల్ పాల్సీ రోగులకు సక్రమంగా నడిచేందుకు అవకాశం కల్పించవచ్చని ప్రముఖ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె.దుర్గా నాగరాజు తెలిపారు. వరల్డ్ సెరిబ్రల్ పాల్సీ డే పురస్కరించుకుని శుక్రవారం సూర్యారావుపేటలోని అను హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ దుర్గా నాగరాజు మాట్లాడుతూ, మెదడులోని కణజాలం దెబ్బతినడం వల్ల సెరిబ్రల్ పాల్సీ సమస్య ఏర్పడవచ్చని అన్నారు. సెరిబ్రల్ పాల్సీ అనేది మానసిక సమస్య కాదని, శారీరక రుగ్మత మాత్రమేనని డాక్టర్ దుర్గా నాగరాజు వివరించారు. సెరిబ్రల్ పాల్సీ లక్షణాలను గుర్తించిన వెంటనే చికిత్స ఆరంభిస్తే మెరుగైన ఫలితాలను సాధించొచ్చని తెలిపారు. సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలకు బొటాక్స్ ఇంజెక్షన్ సత్ఫలితాలను ఇస్తుందని, బొటాక్ ఇంజెక్షన్ సహాయంతో బిగుసుకుపోయిన కండరాలను సడలింపజేసి సక్రమంగా నడిచేలా చేయవచ్చని వివరించారు. కండరాల బిగువును బట్టి మూడేళ్ల వయసు దాటిన అనంతరం ఎప్పుడైనా ఆపరేషన్ చేయవచ్చని తెలిపారు. ఆపరేషన్ అనంతరం కేవలం మూడు రోజుల వ్యవధిలోనే రోగి నడవడం ఆరంభించవచ్చని అన్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ, సెరిబ్రల్ పాల్సీ కారణంగా నడవలేని, నడకలో వ్యత్యాసం ఉన్న చిన్నారులకు, కాలు, చేయి వంకర, పుట్టుకతో అంగవైకల్యం ఉన్న పిల్లల కోసం ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ విశ్వేశ్వరరావు, సెరిబ్రల్ పాల్సీ సమస్యతో బాధపడుతున్న పిల్లలు, వారి తల్లిదండ్రులు, సంరక్షకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి : గంపలగూడెం: మండలంలోని నారింకిపాడు, అనుములంక, కనుమూరు, తదితర గ్రామాల్లో ఈ ఏడాది మిర్చి తోటలకు తీవ్రంగా తెగుళ్ల సోకిన విషయం తెలిసిందే. దీనితో రైతులు వందలాది ఎకరాలను ఇప్పటికే పీకి, తిరిగి మిర్చి మొక్కలు నాటి సాగు చేస్తున్నారు. మరికొందరు బొబ్బరు తెగులు వచ్చిన మిరప తోటలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో సదరు పంటలను పరిశీలించేందుకు లాం ఫామ్ శాస్త్రవేత్తలు డాక్టర్ విజయలక్ష్మి, ఫణీంద్ర, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ, స్థానిక హార్టికల్చర్ ఏవో అహ్మద్, వ్యవసాయ అధికారి బి సాయి శ్రీ లు శుక్రవారం పంటలను పరిశీలించారు. ఈ జబ్బును జెమినీ వైరస్‌గా గుర్తించినట్లు తెలిపారు. కనుమూరులో రైతులను సమావేశపరిచి పంటలపై సస్యరక్షణ చర్యలకు శిక్షణ ఇచ్చారు.

ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలి

బొబ్బర రోగంతో దెబ్బతిన్న మిర్చి తోటల యజమానులకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలని రైతు సంఘాల నాయకులు చనిమోలు సైదులు, గువ్వల సీతారాం రెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డిలు డిమాండ్ చేశారు. ప్రతి ఎకరా 30 వేల రూపాయలు కవులు ఖర్చులు ఉన్నాయని, ఆపై 80,000 వరకు పంట ఖర్చులు అయినట్లు తెలిపారు. ప్రతి ఎకరాకు ఈ లక్ష పరిహారం ప్రభుత్వం పంటల భీమా ద్వారా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నుంచి పరిహారం వచ్చేలా ప్రయత్నిస్తామని చెప్పారు.

ఫార్మసీ కంపెనీలతో కాలుష్యం



పెద్దవరం గ్రామంలో నిర్మాణం అవుతున్న కలుషితమైన ఫార్మాసిటికల్ కంపెనీలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో ఫార్మసీ కంపెనీలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తు న్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. అధికారులు ముడుపులు తీసుకుని అనుమతులు ఇస్తూ ప్రజలు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కంపెనీలు కృష్ణానది అతి సమీపంలో ప్రారంభించడం వలన ఆయా గ్రామ ప్రాంతాల్లో గాలి, భూగర్భ జలాలు, పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి. ఇప్పటికే పెద్దవరంలో క్రక్స్ బయోటెక్ ఇథనాల్ ఫ్యాక్టరీ రసాయనాలతో కష్ణానది నది జలాలు కలుషితం అవుతున్నాయి. ఆ కంపెనీ నుంచి వస్తున్న దుర్గంధం వాసనతో ప్రజలు అనారోగ్యం సమస్యలతో బాధ పడుతున్నారు. అతి భయంకరమైన, ప్రమాదకరమైన కాలుష్యాన్ని వెదజల్లుతూ పశువులకు, పశుపక్షాదులకు సైతం ఆయువు ప్రమాణాలు తరిగి పోవడానికి కారణం అవుతున్నాయి. ఇవే కాకుండా ప్రజలు, మూగజీవులు పలు రకాల వ్యాధులకు గురౌతున్నాయి. పర్యావరణం సమతుల్యత దెబ్బతింటుంది. దీనివల్ల కాలుష్యం మూలాన పర్యావరణం నాశనానికి కారణం అవుతున్నా పెద్దవరం గ్రామంలో అదికార, ప్రదాన పార్టీల ప్రదాన నాయకులకు బారీ స్థాయిలో మా ముళ్ళు, కాంట్రాక్టులు ఇచ్చి మేనేజ్ చేసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పబ్లిక్ హియిరింగ్ ఏర్పాటు లేకుండానే గ్రామాల్లో ఎవరికీ తెలియపరచకుండా రహస్యంగా అనుమతులు పొందుతున్నారని సమాచారం. అడ్డగోలుగా వస్తున్న కలుషిత కంపెనీలపై చర్యలు తీసుకోవాలని నందిగామ, చందర్లపాడు మండలాల ప్రజలు వాపోతున్నారు. అందువలన రెండు మండలాలలో ఉన్న ప్రజలంతా కూడా పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో ఇలాంటి భయంకరమైన పొల్యూషన్ వచ్చే కంపెనీలను అనుమతులు ఇవ్వకుండా నిలుపుదల చేసి తమ ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.



కంపెనీలకు రహదారులు వేస్తున్న దశ్యం



ఎక్కడ చూసినా మద్యం సీసాలే !

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ శివారు హనుమంతుపాలెం జగనన్న కాలనీలకు వెళ్లే దారుల్లో చుట్టుపక్కల ఉన్న పొలాల్లో అధిక సంఖ్యలో తాగి పడేసిన మద్యం బాటిల్లు దర్శనమిస్తున్నాయి. పంట పొలాల్లో చెల్లాచెదురుగా పగిలి పడి ఉన్న మద్యం బాటిళ్లలతో పల్లెసీమలు అసాంఘిక కార్యక్ర మాలకు అడ్డాగా మారింది. పంట పొలాల్లో పనిచేయడానికి వచ్చిన కూలీలకు సీసా పెంకులు ప్రమాదకరంగా మారాయి. దుక్కి దున్నుతున్న ఎద్దులకు పెంకులు గుచ్చుకుని విలవిల్లాడుతున్నాయి. జగనన్న కాలనీలపై పోలీసు నిఘా కరువైంది. పోలీసు వాహనం వచ్చి నప్పుడు దాక్కుని ఆ వాహనం వెళ్లి పోయి న వెంటనే విచ్చలవిడిగా మందు బాబులు మద్యం సేవిస్తున్నారు. మద్యం బాబుల ఆటలు కట్టించాలని ప్రజలు కోరుతున్నారు.



ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి వత్సవాయి : ట్రాక్టర్ అదుపుతప్పి వ్యక్తిని ఢీకొనటంతో మృతి చెందిన సంఘటన మండ లంలోని సింగవరం గ్రామం లో శుక్రవారం చోటు చేసుకుంది. సేకరిం చిన సమాచారం మేరకు ఆ గ్రామా నికి చెందిన ధారావత్ బాలు(55) తెల్లవారుజామున అరక తోలుకొని వెళ్తుండగా వెనకనుంచి అదే గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవాలయంకు బయలుదేరి వెళుతుండగా ఢీ కొట్టడంతో బాలు అక్కడికక్కడే మృతి చెందాడు. వత్సవాయి ఎస్ఐ అభిమన్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయ అభివద్ధి పనులలో భాగంగా నిర్మాణంలో ఉన్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి నూతన ఆలయ పనులను ఆలయ కార్యని ర్వాహణాధికారి, దేవా దాయశాఖ స్థపతి పరమేశ్వరప్పతో కలిసి శుక్రవారం పరిశీలించి పనుల స్టేటస్ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. శివాలయం నిర్మాణంలో భాగంగా అవసరమగు నూతన విగ్రహాలను ఆలయ స్తంబవర్గంలో 13. విగ్రహా లు మొదటి కర్ణకూటములో అష్టదిక్పా లకులు 8 విగ్రహాలు, పడమర భాగం నందు మొదటి కర్ణకోట మధ్య భాగంలో శ్రీ శరభ మూర్తి మరియు శిఖర భాగంలో వచ్చు చతు ర్ముఖ (బ్రహ్మ) అమర్చనున్నారు. అనంతరం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజి నీరింగ్ అధికారులకు, కాంట్రా క్టరు వారికి తెలి పారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వా హణాధికారి వారితో పాటుగా ఆలయ ఇంజ నీరిజంగ్ సిబ్బంది, కాంట్రాక్టర్ గణేష్ ఉన్నారు.



విగ్రహాలను పరిశీలిస్తున్న ఇఓ తదితరులు

కౌలు రైతులకు రుణాలివ్వాలని ధర్నా




ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ప్రతి కౌలు రైతుకు సి సి ఆర్ సి కార్డులు ఇచ్చి,కార్డులు వచ్చిన ప్రతి ఒక్కరికి ఈ క్రాప్ నమోదు, పంట రుణాలు, క్రాఫ్ ఇన్సూరెన్స్, పంట నష్టపరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన ప్రభుత్వం వాస్తవ కౌలు రైతులకు కార్డులు కూడా సరిగా ఇవ్వటం లేదని, కార్డులు వచ్చినా రుణాలు ఇవ్వటానికి బ్యాంకర్లు రకరకాల కొర్రీలు వేస్తున్నారని కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి కంచర్ల రంగారావు అన్నారు. కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని శుక్రవారం తోట్లవల్లూరు సప్తగిరి గ్రామీణ బ్యాంకు వద్ద కౌలు రైతుల ధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడారు. దేవాలయ భూముల కౌలు రైతుల సిసిఆర్ కార్డుల్లో ఖాతా నంబరు లేదు కాబట్టి పంట రుణం ఇవ్వలేము అని చెప్పటం చాలా అన్యాయమని, కార్డుల్లో ఖాతా నంబర్ లేకపోవడం అది రెవెన్యూ వారి పొరపాటు గాని కౌలు రైతు తప్పు కాదు కదా అని ప్రశ్నించారు. మరో రైతుకు భూ యజమానికి ఉన్న నాలుగు ఎకరాలలో రెండు ఎకరాలు కౌలు చేస్తున్న అదే సర్వే నంబర్లు వేరే వాళ్ళు రుణం తీసుకున్నారని మీకు ఇవ్వటం కుదరదని చెప్పటం చాలా దారుణమన్నారు. రకరకాల కారణాలతో వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వకుండా మరిఎవరికి ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఇదేనా ప్రభుత్వ పారదర్శకత అని ప్రశ్నించారు. బ్యాంకర్లు ,ప్రభుత్వం ఇప్పటికైనా కౌలు రైతులకు రుణాలు అందేదానికోసం కషి చేయాలని ఆయన కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బ్యాంకు మేనేజర్ కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె శివ నాగేంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ప్రకాష్ రావు, కంభం కొండలు బాబు, రామ్మోహన్ ,యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సహకారం తీసుకుంటామనడం తెలివి తక్కువతనం

- పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు



ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్రంలో వైసీపీని ఓడించి జనసేన, టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుచేసేందుకు భారతీయ జనతాపార్టీ సహకారం కూడా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ చెప్పడం తెలివి తక్కువ తనమని, అది ఎంతమాత్రం సరికాదని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అభిప్రాయ పడ్డారు. వైసీపీని ప్రభుత్వాన్ని అంత మొందించి జనసేన, టీడీపీ కలసి ప్రభుత్వం. ఏర్పాటుచేసేందుకు బీజేపీతో జతకడతామని కైకలూరు, ముదినేపల్లి ప్రాంతాల్లో వారా హి యాత్ర సందర్భంగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం ఉయ్యూరులోని ఆయన నివాసంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో నేడు అరాచక పాలన నడుస్తున్న పరిస్థితుల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలకు కలసి వైసీపీని ఓడించి ప్రభుత్వం ఏర్పాటుచేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ కు రాజకీయంగా పరిణతి ఉందని భావిస్తుంటే కొన్ని విషయాల్లో ఏమీ తెలియదని ఆయన మాటలను బట్టి తెలుస్తుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి చేసే అక్రమా .లు, అవినీతి కార్యక్రమాలన్నీ మోదీ, అమితీలకు తెలిసే జరుగుతున్నాయని ఆరోపిం చారు. చంద్రబాబునాయుడు అరెస్టు, జైలుకు పంపడం కూడా బీజేపీ పెద్దల అను మతి తీసుకునే జగన్మోహన్ రెడ్డి ముందుకు అడుగు వేశారన్నది అదరికి తెలుసని పేర్కొన్నారు.

దళితులకు శ్మశానభూమిని వ్యతిరేకించడం శోచనీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆనందపురం దళితవాడకు శ్మశానభూమి కేటాయింపుకు గండిగుంట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యతిరేకించారని సామా జిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉయ్యూరు మండలం, గండిగుంట గ్రామ శివారు ఆనందపురం గ్రామ దళితవాడ స్మశానభూమి నిమిత్తం సర్వే నెం. 926లోని య. 0–23 సెంట్ల భూమిని కేటాయింపుకు గండిగుంట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్, 9 మంది గ్రామపంచాయతీ సభ్యులు వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు. గత 100 సంవత్స రాలుగా ఆనందపురం దళితవాడకు స్మశానభూమి లేక పుల్లేరు కాలువగట్టుపై దహనక్రియలు నిర్వహిస్తున్నారు. దళితలకు కనీసం శ్మశానభూమి కేటాయించటానికి కూడా తెలుగుదేశం పార్టీ వ్యతిరేకత తెల్పడం ఎంతో శోచనీ యమని శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు.

విద్యార్థులు భవిష్యత్తుపై దృష్టి సారించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మచిలీపట్నం దిశా పోలీస్ వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, మనుషుల అక్రమ రవాణా, మాదకద్రవ్యాల వాడకం, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై అవగాహన సదస్సు స్థానిక ఏఏఎస్ఎం అండ్ వివిఆర్ఎస్ ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిశ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.మాణిక్యమ్మ మాట్లాడుతూ విద్యార్థులు నిబద్ధతతో చదువు పట్ల శ్రద్ధ వహించాలని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులు అవ్వరాదని సూచించారు. విద్యార్థులు బాధ్యతతో మెలగాలని, తల్లిదండ్రుల బాధలు అర్థం చేసుకొని తమ బంగారు భవిష్యత్తు కోసం కష్టపడి చదవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో విద్యార్థులను చాలా విషయాలు పక్క దోవ పట్టిస్తు



మాట్లాడుతున్న ఎస్ఐ మాణిక్యమ్మ

న్నాయని అలాంటి విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.విద్యార్థులందరూ కూడా దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవలసిందిగా పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు వివిధ చట్టాలు, శిక్షలు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎన్. రాజశేఖర్, దిశ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికి ఎంఎల్ఎ వంశీ కృషి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎవరూ చేయలేనటువంటి క్లిష్టమైన ప్రజాభివద్ధి పనులను ఎమ్మెల్యే వంశీ చేస్తున్నారని ఏఎంసీ చైర్మన్ అంజనీ కుమారి తెలిపారు. శుక్రవారం గన్నవరంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇళ్ల స్థలాల ఉచిత రిజిస్ట్రేషన్ కూడా ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడి సాధించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని అన్నారు. ఈ లబ్దిదారుల్లో పార్టీలకు అతీతంగా ఉన్నారనీ ముఖ్యంగా ప్రత్యర్థి పార్టీకి చెందిన వారు ఉన్నారన్నారు. అయినా అందరినీ సమదృష్టితో చూసి అందరికీ ఉచిత రిజిస్ట్రేషన్ చేయించడం అనేది గొప్ప విషయమన్నారు. అలాగే 70 సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్నటువంటి చిరివాడ సుమారు 400 ఎకరాల ఈనాం భూముల సమస్య కూడా పరిష్కరించి రైతులకు ఎంతో మేలు చేశారనీ గుర్తు చేశారు. రైతులు అధికారులు చుట్టూ తిరగకుండానే తానే అన్ని చూసుకుని ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించారన్నారు. అలాగే 40 నుండి 50 సంవత్సరాలుగా బాహుబలెంద్రుని గూడెం లో సుమారు 100 ఎకరాలకు పైగా అపరిష్కతముగా ఉన్నటువంటి భూ సమస్యను కూడా శాశ్వతంగా పరిష్కరించి రైతులకు ఎంతో మేలు చేశారన్నారు.

ఎన్‌సిసిలో హిమజకు సిల్వర్ మెడల్



ప్రజాశక్తి-ఉయ్యూరు : ఎజి అండ్ యస్.జి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తతీయ సంవత్సరము చదువుతున్న యన్.సి.సి క్యాడెట్ బి. హిమజ సెప్టెంబర్ 20 వ తేదిన ఢిల్లీలో జాతీయ స్థాయిలో జరిగిన ఐస్ ఇంటర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ షూటింగ్ పోటీలో సిల్వర్ మెడల్ను సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. శ్రీరామ్ విలేఖర్ల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా డాక్టర్ వి. శ్రీరామ్ మాటా డుతూ ఎన్‌సిసిలో మూడు విభాగాలు ఉంటాయని ఆర్మీ వింగ్‌లో బి.హిమజ సిల్వర్ మెడల్ను సాధించిందని పేర్కొ న్నారు. కళాశాల ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ, యన్ .సి.సి కన్వీనర్ పి. శ్రీరామ్ తేజ హిమజను అభినందించారు.

ఇళ్ల నిర్మాణానికి సిమెంట్ అందజేత



ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు దేవినేని కష్ణ కిషోర్ గ్రామంలో ఇళ్ళు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి సిమెంట్ బస్తాలను అందించే బహత్తర కార్యక్రమం గత కొంతకాలంగా చేపట్టారు. ఇప్పటివరకు పక్కా ఇళ్ళు నిర్మిస్తున్న వారికి వేలాది సిమెంట్ బస్తాలను అందించడమే కాకుండా వివాహం చేసుకునే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అలాగే చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ పలువురి మన్ననలు పొందారు.గ్రామంలో పక్కా ఇల్లు నిర్మించుకుంటున్న పెదగర్ల మరియమ్మ అనే మహిళకు గురువారం 50 సిమెంట్ బస్తాలను అందించారు. కొయ్యూరు గ్రామానికి చెందిన అరిగే సూర్య ప్రకాశరావు కు 50 బస్తాల సిమెంట్ అందించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మిల్క్ సొసైటీ అధ్యక్షుడు , తెలుగు దేశం నాయకులు కొల్లి రంగారావు పాల్గొన్నారు.

దస్తావేజులేఖర్ల మనుగడ ప్రశ్నార్థకం

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 విధానం దస్తావేజు లేఖరుల మనుగడను దెబ్బతీసే విధంగా ఉందని డాక్యుమెంట్ రైటర్ల సంఘం జిల్లా నాయకులు కస్తూరి ప్రసాద్ అన్నారు. చల్లపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖరులు శు క్రవారం ధర్నా నిర్వహించారు. పెన్ డౌన్ కొనసాగి స్తున్నారు. కస్తూరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన నూతన విధానానికి నిరసనగా పెన్ డౌన్ చేపట్టినట్లు తెలిపారు. దస్తావేజు లేఖరుల వత్తికి భంగం కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు కామరాజుగడ్డ మోహన్, వడ్డమూడి రాజశేఖర్, తోట రాజశేఖర్, తాళ్లూరి ఫణి హరి ప్రసాద్, ఆకుల లక్ష్మీ నారాయణ, బత్తుల సోమసాయి, తోట నాగేశ్వరరావు , సోమిశెట్టి వెంకట మాణిక్యాలరావు పాల్గొన్నారు.

పార్కింగ్ పేరుతో దోపిడీ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి బస్టాండ్‌లో వాహనదారులను పార్కింగ్ నిర్వాహకులు అడ్డంగా దోచుకుంటున్న ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో పార్కింగ్ నిర్వాహకులతో ఆర్టీసీ అధికారులు కుమ్మక్కయ్యారని వాహనదారులు మండిప డుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీస చార్జీలు సైకిల్ కి మూడు రూపాయలు మోటార్ వాహనానికి ఐదు రూపాయలు ఉండగా నిర్వహకులు ఇష్టానుసారంగా 20 రూపాయలు వసూలు చేస్తున్నారు. మొత్తం మీద ప్రతి ఆరు గంటలకు 20 రూపాయలు చొప్పున వసూలు చేస్తూ ప్రయాణికులను దోచుకుంటున్నారు. బస్టాండ్ ప్రదేశంలో ఎవరైనా వాహనదారులు వాహనాలు నిలిపినట్లయితే నిర్వాహకులు వాహనదారులపై దౌర్జన్యానికి దిగిన సందర్భాలు చోటుచేసుకుంటున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం మొత్తాన్ని నిర్వాహకులకు అప్పగించినట్లుగా వారు వ్యవహ రిస్తున్నారు. ధరలను పర్యవేక్షించవలసిన ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో అధికారులు నిర్వాహకులతో కుమ్మక్కై ప్రయాణికులను దోసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయింపు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని మల్లంపల్లి గ్రామ శివారు బొళ్లపాడు గ్రామస్తులకు స్మశాన వాటిక లేక గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్ బి. రామానాయక్ దృష్టికి తీసుకెళ్లగా, గ్రామంలోని ఆర్.ఎస్.నెంబర్ 32లో గల 30 సెంట్ల స్థలాన్ని (ఎఫ్‌ఎల్ఆర్ నందు డొంక పోరంబోకు) భూమిని గుర్తించి స్మశాన వాటిక వినియోగానికి అనుకూలంగా ఉంటుందని తహసీల్దార్ గుర్తించారు. ఈ విషయమై గ్రామపంచాయతీ సర్పంచ్ బెల్లంకొండ అమలేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు తీర్మానం చేసి రెవెన్యూ వారికి అంగీకార పత్రం అందించారు. దీంతో రెవెన్యూ వారు 30 సెంట్లు స్థలం స్మశాన వాటికకు కేటాయించారు. శు క్రవారం సదరు స్థలాన్ని తహసీల్దార్ బి.రామానాయక్, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, ఎంపీటీసీ కొలుసు ఝాన్సీలక్ష్మి, సర్పంచ్ బెల్లంకొండ అమలేశ్వరరావు, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, గ్రామస్తులు పరిశీలించారు. గత కొంతకాలంగా స్మశానవాటిక లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, సమస్యను పరిష్కరించిన తహసీల్దార్, గ్రామ పంచాయతీ సర్పంచ్, ఏఎంసీ చైర్మన్, ఎంపీటీసీలకు, పంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.


శ్మశానవాటిక స్థలం చూపుతున్న దృశ్యం

మాతా శిశు మరణాలను నివారించండి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : మాతా శిశు మరణాలకు గల కారణాలను అన్వేషించి పూర్తి స్థాయిలో మరణాలను నివారించి మాతా శిశుమరణ రక్షిత జిల్లాగా తీర్చిదిద్దేలా వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు అన్నారు. ఈ ఏడాది జూలై, ఆగస్టు నెలలో సంభవించిన మాతా శిశు మరణాలపై జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో శుక్రవారం నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ మాతా శిశు మరణాల నివారణపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన్నప్పటికి మరణాలు సంభవిస్తున్నాయన్నారు. జూలై ఆగస్టు మాసంలో రెండు మాతృ మరణాలు జూలై నెలలో 14, ఆగస్టు నెలలో 23 మరణాలు సంభవించడం జరిగిందన్నారు. ఈజూమ్ కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యం. సుహాసిని, డిప్యూటి డియం అండ్ హెచ్‌వో డా.జె హిందుమతి, క్షయ నియంత్రాధికారిణి డా. పద్మవతి, జిల్లా నర్సింగ్ అధికారిణి కె.ఎస్ లిడియా,మహిళ శిశు సంక్షేమ శాఖ సిడిపివో యం. నాగమణి పాల్గొన్నారు.

ఇన్ఫర్మేషన్ పార్కు పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : అభివద్ధి చెందుతున్న సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ లోని ఇన్ఫర్మేషన్ పార్కు ను శుక్రవారం ఉదయం నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్లాంట్లో ఆధునికీకరణ పనులను, పార్కులో ఏర్పాటు చేసిన ఆడిటోరియంను పరిశీలించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కెవి.సత్యవతి, డిప్యూటీ సిటి ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, ఎగ్గిక్యుటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరినీ ఆరోగ్యవంతులను చేయడమే ఆరోగ్య సురక్ష లక్ష్యం

విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నగర ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారం జరుగుతుందని, డివిజన్ల వారిగా జరిగే సురక్ష క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం సర్కిల్-2 నగరపాలక సంస్థ పరిధిలోని 58 వ డివిజన్ ఇందిరానాయక్ నగర్‌లోని వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద , సర్కిల్-3 నగరపాలక సంస్థ పరిధిలోని 5 వ డివిజన్ క్రిస్తురాజుపురంలోని వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణువర్ధన్, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నగరంలో ఇంటిలో ఎవ్వరూ అనారోగ్యంగా ఉన్నా వారికీ మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ఎంఎల్ఎ మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ పేద



ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. అవినాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజా రెడ్డి, 5వ డివిజన్ కార్పొరేటర్ కలాపాల అంబేద్కర్, జిల్లా వైద్య శాఖ అధికారి సుహాసిని, మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్స్, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మాజీ మంత్రి వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక కలర్ హాస్పటల్‌లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ మెరుగైన ఆరోగ్యం ఇవ్వాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆరోగ్యశ్రీని తెచ్చి పేదల ఆరోగ్యం మెరుగు పరచిన వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజల వైద్యం మీద గొప్ప సంకల్పం ఉందన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చి 5 కాలేజీలు ప్రారంభించారన్నారు. ప్రజలంతా ఆరోగ్య సురక్ష క్యాంపులను



సద్వినియోగం చేసుకోవాలనీ పిలుపునిచ్చారు. క్యాంప్ కి వచ్చిన ప్రజలతో మాట్లాడి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి సంఖ్యకు అనుగుణంగా క్యాంప్‌లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోకున్నా నేరుగా క్యాంప్‌కు వచ్చిన వారికి తగిని వైద్య పరీక్షలు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు కర్నాటి రాంబాబు, మనోజ్ కొఠారి, తోలేటి శ్రీకాంత్, గౌస్ మొహిద్దీన్, 54వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ అర్షద్ అకీబ్, మైలవరపు దుర్గారావు, మైలవరపు కృష్ణ, జిల్లా వైద్య శాఖ అధికారి సుహాసిని, సీఎంహెచ్వో రత్నావళి పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

సాగు సంక్షోభం

ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. ఈ ఏడాది 10,819 ఎకరాలకే చెరకు సాగు పరిమితమైంది. ఈ నేపథ్యంలోనే ఒకప్పుడు 12 లక్షల టన్నులు క్రసింగ్ చేసే ఉయ్యూరు చక్కర ఫ్యాక్టరీ...2023-24 సీజన్లో నాలుగు లక్షల టన్నుల క్రషింగ్‌కు పరిమితం కానుందని ఫ్యాక్టరీ యాజమాన్యం అంచనా వేస్తోంది. ఈక్రమంలోనే మచిలీపట్నం, నందివాడ, గుడివాడ, కృత్తివెన్ను, బంటుమిల్లి, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు తదితర ప్రాంతాల్లోని వ్యవసాయ భూములు ఆక్వా చెరువులుగా మారిపోయాయి. విజయవాడ సమీపంలోని పెనమలూరు, కంకిపాడు, గన్నవరంతోపాటు ఉయ్యూరు, గుడివాడ, మచిలీపట్నం ప్రాంతాల్లోని వందల ఎకరాల్లో రియల్ వెంచర్లు వెలిశాయి.

దాళ్వాకు నీరు నిలిపివేత !

రబీ సీజన్ (అక్టోబర్ 1 నుంచి మార్చి 31 వరకు)లో సారవంతమైన భూముల్లో అపరాలు (మినుము, పెసర)తోపాటు తీర ప్రాంతంలోని క్షార భూముల్లో దాళ్వా వరి సాగు చేస్తారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు లేదని, కాల్వలకు మరమ్మతులు నిర్వహించాలనే కారణాలు చూపుతూ దాళ్వా వరికి నీటిని విడుదల చేయలేదు. దీంతో 2019-20 సీజన్లో అత్యధికంగా 1,72,659 ఎకరాల్లో పంటలు సాగవ్వగా, 2022-23 సీజన్‌కు వచ్చేసరికి 1,52,251 హెక్టార్లకు సాగు పరిమితమైంది. ఈ కాలంలో 20 వేల హెక్లార్లలో సాగు విస్తీర్ణం తగ్గిపోయింది.

సమస్యలకు కేరాఫ్ 'సెంట్రల్'

నేపథ్యంలో స్థానికులు అనేకసార్లు ఆందోళనలకు పూనుకున్నారు. మధ్యలోనే నిలిచిపోయిన మధురానగర్ ఆర్‌యుబి కారణంగా ఆ ప్రాంత ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. దీనికి సంబంధించి పెండింగ్ బిల్లులు చెల్లింపు జరగకపోవడంతోనే పనులు నిలిచిపోయాయని విమర్శలు వస్తున్నాయి. అలాగే ఆర్‌ఆర్‌పేట-అయోధ్యనగర్ మధ్య రైల్వే ట్రాక్‌పై నుంచి ఉన్న నడక దారిని నిలుపుదల చేయడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులుపడుతున్నారు. 1వ డివిజన్ పరిధిలోని బుడమేరు, రైవస్, ఏలూరు కాల్వల గట్లపై నివసిస్తున్న వారితో పాటు భానూనగర్ ఇళ్ల పట్టాల సమస్య, వాంబేకాలనీ, ఆర్‌ఆర్‌పేట, కస్తూరిబాయిపేట, బసవతారక నగర్ తదితర ప్రాంతాల్లోని పేదలు నివసిస్తున్న వేలాది గృహాలకు పట్టాలకు రిజిస్ట్రేషన్ సమస్య దీర్ఘకాలంగా నెలకొంది. నత్తనడకన సాగుతున్న సత్యనారాయణపురంలోని యుజిడి పంపింగ్ స్టేషన్ పనులు ఎప్పటికీ పూర్తవుతాయో ప్రశ్నార్థకంగా ఉంది. ఇదే ప్రాంతంలో విఎంసికి చెందిన ఖర్మల భవన్ కమర్షియల్‌గా కాకుండా ఉచితంగా కేటాయించాలని డిమాండ్ ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. కమర్షియల్ కేంద్రంగా ఉండి, వివిధ పన్నుల రూపంలో ప్రభుత్వానికి భారీ మొత్తంలో రాబడి వస్తున్నా గవర్నర్‌పేటలో సరైన రోడ్డు, యుజిడి సదుపాయం లేకుండా పోయింది. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా రహదారులపై నీరు నిలిచిపోతోంది. విఎంసికి సంబంధించి 57 ఎకరాల డిస్నీల్యాండ్ స్థలం ఉన్నా దీనిని పేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలనే డిమాండ్ ఉన్నా పట్టించుకోకుండా దానిని కబేళాకు కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీంతో మొన్నటి వరకు ఎక్సెల్ ప్లాంట్‌తో తీవ్ర దుర్గంధాన్ని ఎదుర్కొన్న ప్రజలు ఇప్పుడు కబేళా రూపంలో స్థానికుల ఆరోగ్యాలను దెబ్బతీసే కబేళాకు ప్రయత్నాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. రాజధాని ప్రాంత భూముల్లో సెంట్రల్ నియోజకవర్గంలోని వేలాది మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ జరిగినా అవి దక్కుతాయో లేదోననే సందేహం లబ్ధిదారుల్లో నెలకొంది. టిడ్కో గృహాలకు, జగనన్న గృహాలకు ప్రతి లబ్ధిదారుడు డబ్బులు చెల్లించినా నేటికీ ఇళ్ల మంజూరుగాక ఎదురు చూస్తున్న పరిస్థితి ఉంది. వీటితోపాటు పన్ను, ఆస్తి పన్ను, డ్రైనేజి, నీటి మీటర్లు, యుజిడి, పార్కు, డి అండ్ఓ ట్రేడ్ లైసెన్స్‌ల ఫీజుల బాదుడు, ముఖ్యంగా ప్రతి నెలా అమాంతంగా పెరుగుతూ షాక్ కొడ్తున్న విద్యుత్ బిల్లులు, హాకర్లకు గుర్తింపు కార్డులు లేకపోవడం, ఆటో, బిల్డింగ్, ముఠా కార్మికులకు తగ్గిపోయిన పని దినాలు, పడిపోయిన రాబడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి సంక్షేమానికి ఉన్న బోర్డును ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది.

విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం

ప్రయోగాలు జరిగాయని, నేడు నేరుగా ప్రపంచ బ్యాంకు ఆదేశాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. వినాశకరమైన విద్యుత్ సంస్కరణకు నేడు మన రాష్ట్రమే ప్రయోగశాలగా మారటం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను రాష్ట్రంలో తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ సవరణ బిల్లు వల్ల రాష్ట్రంలో దళితులకు, పేదలకు విద్యుత్ సబ్సిడీ పూర్తిగా రద్దవుతుందన్నారు. వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ కూడా లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ ప్రజలపై పెను భారాలు వేస్తున్న విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని, సర్చార్జీలు, అదనపు ఛార్జీల పేరుతో వేస్తున్న ఛార్జీలను ఉపసంహరించుకోవాలని స్మార్ట్ మీటర్ల విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలు మోయలేని భారాన్ని ప్రభుత్వం వేస్తోందన్నారు. స్మార్ట్ మీటర్లతో చేస్తున్న మోసం అంతా అంతాకాదన్నారు. రూ.7 వేలు ఉన్న స్మార్ట్ మీటర్‌ను కాంట్రాక్టర్ పేరుతో ప్రభుత్వం రూ.37 వేలుగా చెబుతోందన్నారు. ఇటువంటి భారాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో ప్రజలందరూ సమీకరణ చేసి పోరాటం ఉధతం చేస్తామన్నారు. సిపిఐ ఎంఎల్ కార్యదర్శి బి వెంకటరామయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న భారాలను వెనక్కి తీసుకోవాలని, ఈ భారాలకు వ్యతిరేకంగా అన్ని నియోజకవర్గాల్లో నమూనా బ్యాలెట్‌ను, నిరసన కార్యక్రమాలను, కరపత్రాలు పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. మీడియా సమావేశంలో సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.రాజేష్, సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిపిఐ జిల్లా నాయకులు అడ్డాడ ప్రసాదు, మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, ఓఎల్ రావు, సిపిఎం నగర నాయకులు ఎండి.యోనాస్, ఎంఏ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
శనివారం 7 అక్టోబర్ 2023

ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రం ఎడారిలా మారే ప్రమాదం

- మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్



మాట్లాడుతున్న మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : నది జలాల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నిర్లక్ష్యం రాష్ట్ర ఎడారిగా మారే ప్రమాదం ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన టిడిపి దీక్షా వద్ద మాట్లాడారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం నదీ జలాల వ్యవహారం పున పరిశీలన చేయమని బ్రిజిష్ కుమార్ క్రిమినల్ కు అప్పగించిందని ఫలితంగా రాష్ట్రం ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. అయినా ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి జగన్ ఈ సమస్యపై ఎవరిని కలవలేదని ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రయోజనాల కంటే స్వప్రయోజనాలకి ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. జగన్ ఎంతసేపు తన అక్రమ వ్యవహా రాలపై కేంద్రం దష్టి పెట్టవద్దని, చంద్రబాబు అరెస్టును సమర్థించాలని, వివేక హత్య కేసులో చర్యలు వేగవంతం చేయవద్దని, అవినాష్ రెడ్డిని అరెస్టు చేయవద్దని, తనపై ఉన్న లక్ష కోట్ల అక్రమ సంపాదన కేసులు విచారణకు రాకపోవడం మాత్రమే జగన్మోహన్ రెడ్డికి చాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే నిర్ణయాలు జరుగుతుంటే నీరో చక్రవర్తి లాగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని బుద్ధ ప్రసాద్ విమర్శించారు. చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి జైల్లో పెట్టించడం, లోకేష్ ని అరెస్ట్ చేయాలని ప్రయత్నించడం, పవన్ కళ్యాణ్ పై తన అనుచరులతో బురద జల్లించే ప్రయత్నాలు చేయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సాగానంపి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని ప్రజలకు బుద్ధ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు .

టిడిపి పై ఆరోపణలు చేసిన మంత్రికి నోటీసులు ఇస్తారా?

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తన వరాహ యాత్రలో భాగంగా పెడన నియోజకవర్గం లో అల్లర్లకు కుట్ర జరుగుతోందని మాట్లాడితే ఆధారాలు చూపించమని పోలీసు వారు పవన్ కళ్యాణ్ కు నోటీసులు ఇచ్చారని, నేడు రాష్ట్ర మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రాష్ట్రంలో అల్లర్లకు తెలుగుదేశం పార్టీ కుట్ర చేస్తుందని ప్రకటించారని ఆయనకు కూడా ఆధారాలు చూపించమని పోలీసులు నోటీసులు ఇచ్చి తమ నిష్పక్షపాతాన్ని నిరూపించుకోవాలని బుద్ధ ప్రసాద్ కోరారు. పోలీసులు చట్టబద్ధంగా పనిచేయాలని అట్లా కాకుండా అధికార ప్రభుత్వానికి లొంగిపోయి పనిచేయడం చట్ట వ్యతిరేకం అవుతుందని దానిని పోలీసు వారు గుర్తించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బుద్ధ ప్రసాద్ హెచ్చరించారు.

సురక్ష శిబిరాల పర్యవేక్షణకు అధికారుల నియామకం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు జిల్లాస్థాయి అధికారులను వివిధ మండలాలకు పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తూ కష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఉత్తర్వులు జారీ చేశారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాలను మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పర్యవేక్షిస్తారని, అలాగే గుడివాడ, గుడ్లవల్లేరు, ఉంగుటూరు మండలాలను గుడివాడ ఆర్డిఓ పర్యవేక్షిం చాలన్నారు. అలాగే ఉయ్యూరు, పామర్రు, పమిడిముక్కల మండలాలను ఉయ్యూరు ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు. పెదపా రుపూడి, నందివాడ మండలాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పర్యవేక్షించాలని, మచిలీపట్నం గూడూరు మండలాలను కె.ఆర్.ఆర్.సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షిస్తారు. చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల్లో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు పర్యవేక్షిస్తారు. పెడన, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాలను ముడా విసి పర్యవేక్షిస్తారు. పెనమ లూరు, తోట్లవల్లూరు, కంకిపాడు మండలాలను ఏపీ ఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ పర్యవేక్షిస్తారు. గన్నవరం, బాపులపాడు మండలాల్లో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పర్యవేక్షిస్తారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నవంబర్ 4వ తేదీ వరకు కొనసా గుతాయన్నారు. పర్యవేక్షణ అధికారులు వైద్య శిబిరాలను సంద ర్శించి, షెడ్యూల్ ప్రకారం శిబిరాలను సజావుగా క్రియా శీలతను గమనించి, అదే రోజు జరుగుతున్నయా లేదా ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అనే నివేదికను తనకు సమర్పించాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

మంత్రి రోజాకు క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి టిడిపి నేత బండారు సత్యనారాయణ బహిరంగ క్షమాపణ చెప్పాలని అవనిగడ్డ ఎంపీపీ తుంగల సుమతి దేవి డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లోకి రావడం అరుగుదుగా జరుగుతూ ఉంటదని అటువంటిది రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధిగా మంత్రిగా సేవలందిస్తున్న రోజా పట్ల తెలుగుదేశం పార్టీ నాయకుడు అసభ్యకరంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఇది మహిళల పట్ల తెలుగుదేశం పార్టీ వారికున్న అభిప్రాయంగా తెలుస్తుందని, మహిళలను గౌరవించలేని వారు రాజకీయాల్లో కొనసాగడం సిగ్గుచేటు అన్నారు. ఒక పక్క రాజకీయాలలో మహిళల పాత్ర రోజురోజుకు పెరుగుతూ ఉంటే ఇటువంటి పురుషాదిక్యత కలిగిన వ్యక్తులు రాజకీయాల్లో కొనసాగటం సమాజానికి హానికరం అన్నారు. వారి పార్టీలో రోజా పనిచేసినప్పుడు గోల్డెన్ లెక్కగా అభివర్ణించిన వారు ఈరోజు రోజా వైసిపి లోకి రాగానే ప్రశ్నించడం తగదన్నారు. తమ కుటుంబాల్లో కూడా మహిళలు ఉంటారు అనే విషయాన్ని మర్చిపోయి ఎదుట మహిళలపై కించపరిచే విధంగా మాట్లాడడం తగదని తక్షణమే సత్యనారాయణ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని రోజాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో మహిళలు సత్యనారాయణను చీకొట్టి సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు తోట వీరమ్మ, బిసా బత్తిన విజయలక్ష్మి, వార్డు సభ్యులు కోట పుష్ప వాణి, ధరావత్ కుమారి, మండల మహిళా కార్యదర్శి సముద్రాల రాజకుమారి పాల్గొన్నారు

ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- ఎన్‌జిఒ నేతలు ఏ విద్యాసాగర్, యండి. ఇక్బాల్



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్లకు సంబంధించిన సరెండర్ లీవ్ పెండింగ్ బిల్లులకు మోక్షం కల్పించేలా తక్షణమే బిల్లుల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని, గతంలో ఎప్పుడు ఉద్యోగులకు ఇటువంటి పరిస్థితి ఎదురు కాలేదని, ఏపిఎన్జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ విద్యాసాగర్, యండి ఇక్బాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపి ఎన్జివో అసోసియేషన్ జిల్లా నగర్ కార్యవర్గ సభ్యులతో జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ నగరంలోని ఏపిఎన్జివో హెూమ్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా చెల్లింపుకు నోచుకోక అనేక బిల్లులు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయన్నారు. ఎంతో కాలంగా ప్రభుత్వం వద్ద అపరిష్కతంగా ఉన్న ఉ. ద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ బిల్లులు ఏపీజీఎల్ ఐ బిల్లులు కూడా చెల్లింపులకు నోచుకోక ప్రభుత్వ వద్ద ఉన్నాయని వాటిని తక్షణమే ఉద్యోగులందరికీ చెల్లింపులు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ కార్యదర్శి ఎండి ఇక్బాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన బిల్లులు ట్రెజరీలో పాస్ అయినప్పటికే ప్రభుత్వం వద్ద చెల్లింపులు కోసం నిలిపివేయటం జరిగిందని, రాష్ట్ర నాయకత్వం అనేక దఫాలుగా ఈ బిల్లుల చెల్లింపులుకై రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, ప్రభుత్వం అనేక గడువులు విధించినప్పటికీ నేటి వరకు ఈ బిల్లులు మంజూరు చేయకపోవడం మధ్యతరగతి ఉద్యోగులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురిచేస్తుందని, ప్రభుత్వం 30 సెప్టెంబర్ లోగా ఈ బిల్లులన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సంగతిని గుర్తుంచుకోవాలని, హామీలకు కట్టుబడి పెండింగ్ బిల్లులు అన్నిటిని చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో మాట్లాడిన వివిధ డిపార్ట్మెంట్ ఎన్జీవో నాయకులు పెండింగ్ బిల్లులు, పెండింగ్ డిఏలు, పెండింగ్లో ఉన్న వేతన సవరణ బకాయిల విషయమై ఉద్యోగుల నుంచి తీవ్ర ఒత్తిడి ఉందని, ఈ విషయమై సంఘం తక్షణమే స్పందించి తగు కార్యాచరణ తీసుకోవాలన్న విషయాన్ని జిల్లా నాయకత్వం దష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్, ఏపిజిఎల్ నుంచి ఉద్యోగులు పెట్టుకున్నా లోన్లు, ఫైనల్ విత్ డ్రాయల్స్ పెండింగ్లో ఉంచడం సరికాదని సమావేశం అభిప్రాయబడింది. ఈ విషయాలన్నిటను రాష్ట్ర నాయకత్వం దష్టికి తీసుకుని వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి తద్వారా బిల్లులు మంజూరు చేయించేలా కార్యాచరణ తీసుకుందామని జిల్లా నాయకత్వం తెలియజేసింది. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రమేష్ యం. రాజుబాబు, జి. రామకష్ణ, బి. వెంకట రమణ, డి. విశ్వనాధ్, బి. సతీస్ కుమార్, బి. నాగేంద్రరావు, కె. శివలీల, నగర కార్యవర్గ సభ్యులు సిహెచ్ శ్రీరామ్, కె. సంపత్కుమార్, మధుసుదన్ రావు ఎస్.కె. నజీర్ హుడేన్, సిహెచ్ వి ఆర్ ప్రసాద్, విజయశ్రీ కాశీన్బాయ్, వివిధ శాఖల ఉద్యోగ సంఘ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలు : సిపిఎం

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే హక్కులను కూడా కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు రాబోవు రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడ సిపిఎం కార్యాల యంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ రంగానికి సంబంధించి సమస్యలు పరిష్కరించాలని విజయ వాడలో మహా ధర్నాకి పిలుపునిచ్చారని గుడివాడలో పోలీసులు రాత్రి నుంచి తమ ఇంటి దగ్గర కాపలా పెట్టి బయటకు వెళ్ళనీయ కుండా నోటీస్ ఇవ్వడంపై మండిపడ్డారు. చర్యలు తీసుకుంటామని నోటీసు ఇచ్చి కూడా ఇంటి దగ్గర పోలీసులు ఉంచడం, అలాగే ఎక్కడికీ కదలనీయకుండా చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఎక్కడో విజయవాడలో జరిగే కార్యక్రమం కోసం ఇక్కడ గుడివాడలో అడ్డుపడే పరిస్థితి వచ్చిందంటే ప్రభుత్వాలు ఎంత భయపడుతున్నాయి అనేది దీన్ని బట్టి అర్థమ వుతుందన్నారు. ఇది సరైన పద్ధతి కాదని ప్రజాస్వామ్యం లో ఇలాంటి పద్ధతులు మానుకోవాలని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్ సమీర్ పాల్గొన్నారు.

బహిరంగ వేలం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో వేంచేసియున్న శ్రీలంకమ్మ అమ్మవారి ఆలయంలో కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునేందుకు బహిరంగ వేలం నిర్వహించారు. శుక్రవారం ఆలయం వద్ద జరిగిన ఈ వేళలో రూ 25 వేల రూపాయల ధరావత్ చెల్లించి ముగ్గురు వ్యక్తులు పాటలో పాల్గొనగా మోపిదేవి చెందిన ఉప్పాల కనకదుర్గ రెండు లక్షల 78 వేల రూపాయలకు హెచ్చు పాట పాడి హక్కులు కైవసం చేసుకున్నారు. కాగా భక్తులు సమర్పించిన ఘటం బిందెలు చీరలు పాటలు కూడా నిర్వహించగా చీరలకు రూ. 37000 ఘటం బిందెలకు రూ. 7500 మొత్తం రూ.44 వేల 500 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు.ఆలయ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 24వ రోజు నందివాడ మండలం నాయకులు నిర్వహించారు. ఈ దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్మాసిరావులు ప్రారంభించారు. నాయకలు సర్పంచ్ కాకరాల సురేష్, నంబూరు రాకేష్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి మద్దాల ఇసాక్, క్లస్టర్ ఇంచార్జిలు ఉప్పల వెంకటేశ్వరరావు, తాతినేని మురళి, మసిముక్కు వేణు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు 24వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం మోపిదేవి మండల టిడిపి నాయకులు దీక్షలో పాల్గొన్నారు. దీక్షలను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోపిదేవి జడ్పిటిసి మెడ బలిమి మల్లికార్జునరావు జయంతి వేడుకలను కూడా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు దీక్షలను బుద్ధ ప్రసాద్ నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. దీక్షలో ఎంపీపీ రావి దుర్గా వాణి, జడ్పిటిసి ఎం మల్లికార్జునరావు కడవకల్లు సీతా రామాంజనేయులు, రావి నాగేశ్వరరావు, రావిర తనగిరి, దొప్పలపూడి గంగాభవాని, మద్దాల శ్రావణి, కొక్కిలిగడ్డ మాధవి, ఎర్రంశెట్టి లెనిన్ తదితరులు పాల్గొనగా వీరికి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు బండే కనకదుర్గ బం డే రాఘవ బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి-గన్నవరం :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ చేసినందున గన్నవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు అధ్వర్యంలో ఉంగు టూరు మండలం పెద్దఆవుటపల్లిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గుడివాడలో...



అవనిగడ్డలో...



పెదఅవుటపల్లిలో..



సోమశేఖర్‌ను సత్కరించి మెమొంటో అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

అభివృద్ధిపై సెమినార్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో శుక్రవారం ఈడిసెల్, యంబిఏ మరియు ఈసిఈ విభాగాల ఆధ్వర్యంలో ఎన్‌యస్‌ఐసి (నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ సంస్థ) వారిచే వ్యవస్థాపకత అభివృద్ధిపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌యస్‌ఐసి డిప్యూటీ జనరల్ మేనేజర్ యం.వి. సోమశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎంట్రప్రెన్యూర్‌షిప్ స్కిల్స్‌ను పెంచుకోవాలన్నారు. 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. వి. విజయదుర్గాప్రసాద్, ఈడిసి సెల్ కన్వీనర్ వి. సుధా చంద్ర, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.


బంగారు చైన్, సూత్రాలు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేస్తున్న దాతలు

బంగారు గొలుసు విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గమ్మ దేవాలయానికి ఎఎంఆర్ ఇండియా లిమిటెడ్, విజయవాడకు చెందిన మహేశ్వర్ రెడ్డి శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 214 గ్రాముల బరువు గల బంగారు చైన్, రెండు సూత్రాలను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుని శుక్రవారం కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వీరికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా చైర్మన్ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. చైర్మన్‌తో పాటుగా ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య ఉన్నారు.

గ్లోబల్ ఎంబిఎ కోర్సు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని మేరిస్ స్టెల్లా కళాశాలలో 'ఐటి కన్వర్జెంట్ గ్లోబల్ ఎంబిఎ' కోర్సును ప్రారంభించినట్లు కళాశాల ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ కె.నాగ సుందరి తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద గల మేరిస్ స్టెల్లా కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఎంబిఎ కోర్సులో కొన్ని మార్పులు చేసి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉపాధి కల్పించేలా ఉండేందుకు కొన్ని సబ్జెక్టులను అదనంగా చేర్చి కోర్సు మార్పు చేసినట్లు తెలిపారు. ఎంబిఎ కోర్సులో హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్ కోర్సులను కూడా చేర్చినట్లు తెలిపారు. వీటితో పాటు యూనిక్ ఫీచర్స్‌గా ఇంటిగ్రేటెడ్ కేంబ్రిడ్జ్ ఇంగ్లీషు కోర్సులను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. కోర్సులో చేరిన విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. విలేకరుల సమావేశంలో కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ రవికుమార్, డాక్టర్ సిస్టర్ లావణ్య, మంజుల, డి.సుమలత, డాక్టర్ అనుపమ పాల్గొన్నారు.

గోవా జాతీయ క్రీడలు

ఆంధ్రప్రదేశ్ చెఫ్ డి మిషన్‌గా ఆర్‌కె పురుషోత్తం

పతకాధికారిగా ఆసియా క్రీడల పతక విజేత యర్రాజీ జ్యోతి





ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం (ఎపిఒఎ) అధ్యక్షుడు ఆర్‌కె పురుషోత్తం అక్టోబర్ 26 నుండి నవంబర్ 9 వరకు గోవాలో నిర్వహించబడే 37వ జాతీయ క్రీడల కోసం ఆంధ్రప్రదేశ్ చెఫ్ డి మిషన్‌గా నామినేట్ అయ్యారు. అలాగే, అంతర్జాతీయ అథ్లెట్, ఆసియా క్రీడల పతక విజేత యర్రాజీ జ్యోతి ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు పతాకధారిగా వ్యవహరిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం (ఎపిఒఎ) ఈ రెండు సూచనలను భారత ఒలింపిక్ సంఘం (ఐఒఎ), గోవా జాతీయ క్రీడల నిర్వహణ కమిటీకి పంపింది. ఎపిఓఎ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎటువంటి వ్యతిరేకత లేకుండా ఈ రెండు నామినేషన్లను ఏకగ్రీవంగా ఆమోదించింది. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో అంతకుముందు జరిగిన జాతీయ క్రీడలలో, అంతర్జాతీయ వాలీబాల్ కోచ్, రిఫరీ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఎవి రమణరావు చెఫ్ డిమిషన్‌గా వ్యవహరించారు. అంతర్జాతీయ ఆర్చరీ వెన్నం జ్యోతి సురేఖ ఆంధ్ర ప్రదేశ్ కంటెంజెంట్‌కు జెండా బేరర్‌గా వ్యవహరించారు. కాగా, మరో ఇద్దరు డిప్యూటీ చెఫ్ డి మిషన్, మరో ఇద్దరు సపోర్టింగ్ స్టాఫ్‌ను నియమించాలని ఎపిఓఎకు ఐఓఎ సమాచారం పంపించింది. దీని గురించి ఈ నెల 12న విజయవాడలో జరిగే ఏపీఓఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ నామినేషన్లను ఖరారు చేయనున్నారు. ఎపిఓఎ అధ్యక్షుడు ఆర్‌కె పురుషోత్తం మాట్లాడుతూ, గోవా నేషనల్ గేమ్స్ యొక్క 37 వ ఎడిషన్ గురించి, ఈ నెల 12న విజయవాడలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)తో సంయుక్త సమావేశం నిర్వహించాలని ఆలోచిస్తోందని,. దాని కోసం, అతని సంఘం ఇప్పటికే శాప్ వైస్ చైర్మన్& మేనేజింగ్ డైరెక్టర్ హెచ్‌ఎం ధ్యానచంద్రకు ఒక లేఖ రాసిందదన్నారు. గోవా జాతీయ క్రీడల కోసం చెఫ్ డి మిషన్‌ను నియమించడానికి సెప్టెంబరులో ఐఓఎ నుండి ఎపిఓఎకి ఎలాంటి ఇమెయిల్‌లు లేదా సమాచారం అందలేదని అతను చెప్పాడు. అప్పుడు ఎపిఓఎ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు తీర్పును అందించడానికి ముందుగానే ఐఓఎ చెఫ్ డి మిషన్, డిప్యూటీ చెఫ్ డి మిషన్, ఇతర సహాయక సిబ్బందికి సంబంధించి ఎపిఓఎకు ఇమెయిల్ పంపించినట్లు తెలిపారు. కాగా, గోవా జాతీయ క్రీడలకు వెళ్లేందుకు ఏపీఓఏ సన్నాహాలు చేస్తోందని తెలిపారు. ఎంపిక చేసిన ఆటల క్రీడా సంఘాలతో సమావేశం నిర్వహించేందుకు తమ సంఘం సిద్ధమైందని తెలిపారు. ప్రస్తుతానికి, బీచ్ వాలీబాల్ (పురుషులు మరియు మహిళలు), బీచ్ హ్యాండ్‌బాల్ (పురుషులు), ఫీల్డ్ హ్యాండ్‌బాల్ (పురుషులు), ఖో-ఖో (పురుషులు), సాఫ్ట్‌బాల్, సెపక్ తక్రా (పురుషులు), అథ్లెటిక్స్, రెజ్లింగ్, బాక్సింగ్, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, స్క్వాష్ , ట్రయాథ్లాన్, గోల్ఫ్, టెన్నిస్, నోయింగ్, కయాకింగ్, రోయింగ్, మోడరన్ పెంటాథ్లాన్, వుషు, యోగా, మల్లకంబా మరియు ఇతర ఆటలు జాతీయ క్రీడలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

రెడ్డిగూడెంలో జగనన్నకు చెబుదాం

హాజరైన కలెక్టర్ డిల్లీరావు


కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ సేవలకు సంబంధించిన పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకి చెబుదాం (1902) కార్యక్రమనికి విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, ఆర్‌డిఒ ప్రసన్నలక్ష్మికి వైసిపి సీనియర్ నాయకులు రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి, ఎంపిపి రామినేని దేవి ప్రవణ్య స్వాగతం పలికారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోలగాని తిరుపతి రావు, మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ మల్లాది రాణి, వైస్ ఎంపిపి-1చాట్ల రాబర్ట్, వైస్ ఎంపిపి-2 పాటిబండ్ల శ్రీనివాస్‌రావు, ఎంపిటిసి సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, రామినేని వీరస్వామి నాయుడు, తహశీల్దార్ పాల్, ఎంపిడిఒ, విష్ణు ప్రసాద్, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీడియాపై దాడులకు నిరసన


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

ప్రజాశక్తి- నందిగామ : మీడియాపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులకు నిరసనగా నందిగామ తహశీల్దార్ కార్యాలయం వద్ద, ఏపీడబ్ల్యూజేఎఫ్, ఎ పి జె ఎఫ్, ది న్యూ ఇండియా జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్, పలు జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నందిగామ జర్నలిస్టులు శుక్రవారం ఉదయం నిరసన తెలిపారు. అనంతరం నందిగామ తహశీల్దార్ నరసింహారావుకు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా నాయకులు ఆకుల వెంకటనారాయణ, జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు బయట పెడుతున్న మీడియా సంస్థలపై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా కేసులు కట్టి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. న్యూస్ క్లిక్ ఎడిటర్ పై కేసులు కట్టడం హేయమైన చర్య అని ఖండించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరారు. నందిగామలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వము ఇళ్ల స్థలాలు పక్క గహాలు నిర్మించాలని కోరారు. తహశీల్దార్ నరసింహారావు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెలది సుగుణ శేఖర రావు, న్యూ ఇండియా జర్నలిస్టు అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పటాన్ మీరా హుస్సేన్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు పాలడుగు సాంబశివరావు, శాఖమూరి మల్లికార్జునరావు, యూట్యూబ్ ఛానల్స్ అసోసియేషన్ నాయకులు షాన్ పాషా, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రజలలో ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు బనేగా స్వస్త్ ఇండియా పేరుతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె. ఎన్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతున్నారని వారికి సరైన సూచనలు ఇచ్చే విధంగా కార్యక్రమాలు వుంటాయని తెలిపారు. విజయవాడతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు వుంటాయని, డెట్టాల్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని అన్నారు.

గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విపత్తులు, వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం గల మౌళిక సదుపాయాల గురించి తెలియచేసేందుకు కోయలిషన్ ఫర్ డిజాస్టర్ రెసిలెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ సంస్థ (సిడిఆర్‌ఐ) డైరెక్టర్ అమిత్ పాత్రి తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ నిర్వహించే కార్యక్రమాలు తదితర విషయాలను గురించి తెలిపారు. రానున్న కాలంలో కూడా సంస్థ ఆధ్వర్యంలో పలు నిర్ణయాలను తీసుకోనుందని దాని గురించి ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో సంస్థ సభ్యులు కమల్ కిషోర్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.


గడపగడపకూ మన ప్రభుత్వంలో సామినేని

సంక్షేమాభివృద్ధికి కృషి

పెనుగంచిప్రోలు : పేద ప్రజలకు సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ పేదల పక్షపాతిగా నిలిచారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నుంచి గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. సచివాలయం 2 పరిధిలో ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలను తెలుసుకుంటూ, వాటి వివరాలు గురించి తెలిపారు. అనంతరం తూర్పు దళిత వాడాలో గల అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి 2వ సచివాలయం పరిధిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, అప్పర్ ప్రైమరీ స్కూల్ మంజూరుకు చేయాలని ఉదయభానుకు వినతిపత్రం సమర్పించారు. మంజూరు చేయిస్తానని ప్రజల హర్షద్వానాల మధ్య ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యురాలు వూట్ల నాగమణి, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ చెన్న కేశవరావు.. వైసిపి రాష్ట్ర నాయకులు వేల్పుల రవికుమార్, తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి మండల అభివద్ధి అధికారి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, ఉట్ల నాగేశ్వరరావు, కన్వీనర్ కన్నమాల శామ్యూల్, ఉపసర్పంచ్ బడిశ పాపారావు, పాల్గొన్నారు.